కంపచెట్లతో బురదమయంగా మారిన హాస్టల్‌కు వెళ్లే రోడ్డు

హాస్టల్‌కు దారేది? | గిరిజన వసతి గృహానికి వెళ్లే రోడ్డు బురదమయం

తుంగతుర్తి, జూన్ 25 : మండల కేంద్రం లోని గిరిజన బాలుర వసతి గృహానికి వెళ్లే మట్టి రోడ్డు బురదమయంగా మారింది. విద్యార్థులు, తల్లిదండ్రులు నిత్యం ఈ దారిలో హాస్టల్‌కు వెళ్లేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదేండ్ల క్రితం తాసీల్దార్ కార్యాలయం పక్క సందు నుంచి వసతి గృహానికి వెళ్లే దారిలో సగం వరకే సీసీ రోడ్డు వేసి వదిలేశారు. మిగిలిన సగం మట్టి రోడ్డు అలాగే ఉండగా వర్షం పడి ఇప్పుడు చిత్తడిగా మారింది. ఆ రోడ్డులో కరెంట్ స్తంభాలు కూడా లేకపోడంతో చీకట్లో అటు వైపు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. పాలకులు, అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మించాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

గ్రామ పంచాయతీ తలుపులు బార్లా!

- కార్యాలయానికి తాళం వేయడం మరిచిన సిబ్బంది

సోమవారం రాత్రి 11గంటలకు తెలిచి ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయ తులుపులు, ఆరు బయటే కుర్చీలు

మఠంపల్లి, జూన్ 25: మండల పరిధిలోని బక్కమంతులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయానికి కార్యదర్శి తాళం వేయడం మరిచారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో కుర్చీలు బయటే దర్శనమివ్వడంతో పాటు కార్యాలయ తలుపులు బార్లా తెరిచి ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటారని వినిపిస్తున్న ఆరోపణలకు ఈ ఘటన బలాన్ని చేకూర్చింది. పంచాయతీ కార్యదర్శి చాంబర్‌లోని బీరువాలో ముఖ్యమైన ఫైల్స్ ఉంటాయని, సిబ్బంది తాళం వేయకుండా వెళ్లడంపై వారికున్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై వివరణ కోసం పంచాయతీ కార్యదర్శి మౌనికకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. ఎంపీఓ ఆంజనేయులును వివరణ కోరగా సిబ్బంది, బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

హుజూర్‌నగర్ ఫైర్ ఎస్ఐగా సుబ్బరామ్‌రెడ్డి

హుజూర్‌నగర్, జూన్ 25 : పట్టణ ఫైర్ ఎస్ఐగా సుబ్బరామ్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ హుజూర్‌నగర్ పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

నిబద్ధతతో వైద్య సేవలందించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ ఏరియా దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ నందలాల్ పవార్

కోదాడ/చిలుకూరు, జూన్ 25 : రోగులకు నిబద్ధతతో వైద్య సేవలందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కోదాడ పట్టణంలోని ఏరియా దవాఖానాను మంగళవారం ఆయన సందర్శించారు. జనరల్ వార్డు, ఎక్స్ రే రూమ్, ప్రయోగశాలను పరిశీలించి, రిజిస్టర్లను చెక్ చేశారు. ఎన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయో సూపరింటెండెంట్ డాక్టర్ దశరథను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసూతి వార్డులో రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ డెలవరీలు ఎక్కువగా జరిగేలా చూడాలని సూపరిండెంట్‌ను ఆదేశించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి విద్యార్థుల చదువు గురించి ఎంఈఓ సలీంషరీఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత కోదాడలో షాదీఖానా నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసి, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి చిలుకూరు మండల పరిధిలోని సీతారాంపురం గుట్ట వద్ద గల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌పర్సన్ సామినేని ప్రమీల, ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్లు ధృవకుమార్, సాయిగౌడ్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య, మంజుల, సర్వేయర్ కనకారావు, నాగేశ్వరరావు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొనారు.

రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన ఏఓలు, ఏఈఓలు, కొద్దిమంది రైతులు

మొక్కుబడిగా రైతుల అభిప్రాయ సేకరణ

పాలకవీడు, జూన్ 25 : రైతు భరోసా కోసం హుజూర్‌నగర్ డివిజన్ స్థాయిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని నామమాత్రంగా నిర్వహించారు. పాలకవీడు మండలం గుడుగుంట్లపాలెం గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ఏడీఏ సంధ్యారాణి ఆధ్వర్యంలో కేవలం 10 మంది రైతుల అభిప్రాయాలను మాత్రమే సేకరించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారులు, రైతులు, మీడియాకు ఎలాంటి సమాచారం అందించలేదు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని ఇలా తూతూమంత్రంగా చేయడమేంటని రైతులు పెదవి విరుస్తున్నారు. రైతుల అభిప్రాయాల సేకరణ అనంతరం డివిజన్ స్థాయి ఏఈఓలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు పాల్గొన్నారు.

రైతు భరోసాపై అవగాహన

నాగారం, జూన్ 25 : మండలంలోని వర్ధమానుకోట రైతు వేదికలో రైతు భరోసాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి గణేశ్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ సస్పెన్షన్

హుజూర్‌నగర్, జూన్ 25 : వినియోగదారుల నుంచి డబ్బు వసూలు చేస్తున్న కరెంట్ లైన్‌మెన్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. డీఈ వెంకట కృష్ణయ్య తెలిపిన వివరాలు.. చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం లైన్‌మెన్‌గా పనిచేస్తున్న పసుపులేటి శ్రీనివాస్ వినియోగదారుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు రావడంతో కోదాడ ఏడీఈ వెంకన్న క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. నిజాలని తేలడంతో శ్రీనివాస్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

లింగ నిర్ధారణ నేరం

- అదనపు కలెక్టర్ లత

సూర్యాపేట, జూన్ 25 : గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నేరమని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా పీఎస్ అండ్ పీఎన్‌డీటీ, ఎంటీపీ చట్టాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణుల స్కానింగ్ అనేది బిడ్డ ఎదుగుదల తెలుకోవడానికి మాత్రమేనని జెండర్ తెలిపేందుకు కాదన్నారు. అంగన్‌వాడీలు, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు చట్టాల గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జయ, మీడియా ఆఫీసర్ అంజయ్య లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

30న మండల సర్వ సభ్య సమావేశం

నూతనకల్, జూన్ 25 : ఈ నెల 30న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సునీత తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. ఆమె వెంట ఎంపీఓ శశికళ, సూపరిండెంట్ రామకృష్ణ ఉన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

జిల్లా ప్రధాన న్యాయమూర్తితో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట సిటీ, జూన్ 25 : జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డిని మంగళవారం జిల్లా కోర్టులో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలెండర్ నంబర్, కేసు ట్రయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, నేరస్తులకు శిక్ష అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు, పోలీసులు సమన్వయంతో పనిచేసి కేసుల పరిష్కారం త్వరితగతిన చూపాలని న్యాయమూర్తి అన్నారు. అనంతరం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్‌ను కలిశారు.

రోడ్లపై ఆకతాయిలను కట్టడి చేయాలి : ఎస్పీ

సూర్యాపేట సిటీ, జూన్ 25 : పట్టణ పరిధిలో అక్రమ కార్యకలాపాలు, వ్యాపారాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రాత్రి పూట ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీసులను ఆదేశించారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎస్పీ వెంట డీఎస్పీ రవి, పట్టణ ఎస్ఐలు కుశలవ, లోకేశ్, బాలకృష్ణ, మహేందర్ సిబ్బంది ఉన్నారు.

రూరల్ పీఎస్ సందర్శన

సూర్యాపేట రూరల్, జూన్ 25 : జిల్లాలో 65వ జాతీయ రహదారి ఎక్కువగా విస్తరించి ఉందని, రోడ్డు భద్రతకు చర్యలు తీసుకొని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్పీ అన్నారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని డీఎస్పీ రవితో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ బాలూనాయక్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థశి

గరికతో అలంకరించిన గణపతి

నేరేడుచర్ల, జూన్ 25 : మండలంలోని సోమప్ప ఆలయంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో సంకటహర చతుర్థశి నిర్వహించారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలోని గణపతి విగ్రహం, శివలింగానికి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామ పూజ గరికతో చేసి స్వామివారికి ఎర్రటి వస్త్రాలతో ముడుపు కట్టారు. ఈ ముడుపును మరుసటి రోజు స్వామి వారికి నివేదన చేస్తామని ఇలా చేస్తే కోరికలు నెరవేరుతాయని అర్చకులు తెలిపారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ పర్యవేక్షించారు.

ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు

బొప్పారంలో ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఆత్మకూర్.ఎస్, జూన్ 25 : మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో 101 సర్వే నెంబర్‌లో మండల రెవెన్యూ అధికారులు మంగళవారం బోర్డును ఏర్పాటు చేశారు. అక్కడ ప్రభుత్వ భూమి అక్రమణకు గురవుతుందని ఫిర్యాదులు అందడంతో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. మండల తాసీల్దార్ వినోద్‌కుమార్, ఆర్ఐ రమేశ్, సర్వేయర్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి పాల్గొనారు.

ప్రభుత్వ భూమి పరిశీలన

భూమిని పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

మేళ్లచెర్వు, జూన్ 25 : మండల కేంద్రంలోని 1088 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. విద్యావసరాల నిమిత్తం దీన్ని ఉపయోగించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు రేవూరు, రామాపురం గ్రామాల్లో కొత్త పెట్రోలు బంకుల ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట తాసీల్దార్ జ్యోతి, ఏఆర్ఐ శశిధర్ ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

అర్వపల్లి, జూన్ 25 : అప్పుల బాధతో మంగళవారం వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. మండల కేంద్రానికి చెందిన కట్ల లింగయ్య(45) టిఫిన్ బండి నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. వ్యక్తిగత అవసరాలకు చేసిన అప్పులు ఎక్కువై ఆ బాధ తట్టుకోలేక సోమవారం ఎలుకల మందు తాగాడు. కుటుంబ సభ్యులు సూర్యాపేట ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ యాకూబ్ తెలిపారు.

96వేల మొక్కలు నాటడమే లక్ష్యం : ఏపీఓ శేఖర్

నేరేడుచర్ల, జూన్ 25 : మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో రానున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా 96వేల మొక్కలు నాటడమే లక్ష్యమని ఏపీఓ శేఖర్ అన్నారు. విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ హరితహారానికి కావాల్సిన మొక్కలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో సిద్ధంగా ఉన్నాయన్నారు.

మొత్తం నర్సరీల్లో 1.36లక్షల మొక్కలు సిద్ధంగా ఉండగా ప్రభుత్వ భూములు, ఖాళీ ప్రదేశాల్లో నాటాలని సూచించారు.

సర్వీసు రోడ్డు నిర్మించాలని రైతుల ఆందోళన

దుర్గపురం అవుటర్ రింగ్ రోడ్డు వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

కోదాడ రూరల్, జూన్ 25 : ఖమ్మం నుంచి కోదాడ వరకు నిర్మిస్తున్న నూతన హైవేలో పట్టణ శివారులోని అవుటర్ రింగ్ రోడ్డు వద్ద సర్వీసు రోడ్డును నిర్మించాలని మంగళవారం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాపురం వద్ద 65వ జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన రింగ్ ఫ్లై ఓవర్ పక్కనే ఈ సర్వీసు రోడ్డును నిర్మించాలని పేర్కొన్నారు. పంట పొలాల వద్ద హైవే ఫ్లైఓవర్‌ను నిర్మించడంతో దారులన్నీ మూసుకపోయాయని, కిందున్న పొలాల రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది నెలకొందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సర్వీసు రోడ్డు నిర్మించాలని కోరారు. విషయం తెలుసుకున్న స్థానిక అధికారులు పంట పొలాలను పరిశీలించి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. తుములూరి సీతరామరాజు, వనపర్తి నర్సయ్య, సైదులు, తిరపతయ్య, వెంకటేశ్వర్లు, భులోకరావు, వీరబాబు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ అనిమియా వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్‌లో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వందన

ఆత్మకూర్.ఎస్/తిరుమలగిరి జూన్ 25 : సికిల్ సెల్ అనిమియా దినోత్సవం సందర్భంగా ఈ వ్యాధిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎస్, తిరుమలగిరి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు వీరేంద్రనాథ్, వందన, రేవతి, సీహెచ్ఓలు ఆవుల వెంకటేశ్వర్లు, బిచ్చానాయక్, హెల్త్ సూపర్‌వైజర్ రంగమ్మ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి : కోటేశ్వర్‌రావు

జిల్లా వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఏఐకెఎంఎస్ నాయకులు

బొడ్రాయిబజార్, జూన్ 25 : నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అరికట్టి రైతులను దళారి వ్యవస్థ నుంచి కాపాడాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వర్ రావు అన్నారు. ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో 2,70,530మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారని వారికి కావాల్సిన విత్తనాలు, ఎరువులు, రుణాలు ప్రభుత్వం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, జిల్లా నాయకులు మేకల కనకరావు, సుకురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఇప్టు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, కనుకుంట్ల సైదులు, వి.నరసింహారావు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, బీఓసీ జిల్లా కార్యదర్శి దేశోజు మధు, పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, డి.వి, నాయకులు పాల్గొన్నారు.

'ఆరోగ్య మహిళ'ను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి

నూతనకల్; జూన్ 25 : ఆరోగ్య మహిళ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి అన్నారు. ప్రతి మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మహిళలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారని ఆమె తెలిపారు. మొత్తం 23 మంది రక్త నమూనాలు పరీక్షలు చేయగా 12 మంది శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీహాబ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది తారమ్మ, వెంకట్‌రెడ్డి, ఆనంద్, సీతారాంరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి : బీఆర్ఎస్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల కార్యదర్శి జీడి సుందర్

అర్వపల్లి, జూన్ 25 : ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి జీడీ సుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిమ్మాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. వానకాలం ప్రారంభమైనా రైతులకు పంట పెట్టుబడి అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ భూర్గుల రాంబాబు, ఎస్సీ అధ్యక్షుడు జీడి లక్ష్మణ్, నర్సయ్య పాల్గొన్నారు.

'పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి'

కోదాడ రూరల్, జూన్ 25 : పట్టణంలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్లను నియంత్రించి, ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమానంద్ అన్నారు. ఎంఈఓ సలీం షరీఫ్‌కు మంగళవారం వినతి పత్రం అందించి ఆయన మాట్లాడారు.

స్నేహితుడి కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసాయం

ఆత్మకూర్.ఎస్, జూన్ 25 : నెమ్మికల్ గ్రామానికి చెందిన బీరవెల్లి శ్యాంసుందర్‌రెడ్డి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు మృతుడి స్నేహితులు రూ.50వేల ఆర్థికసాయం అందించారు. మాజీ సర్పంచ్ గోపగాని సత్యం, వీరబోయిన వెంకన్న, బీరవెల్లి వెంకట్‌రెడ్డి, జగన్ పాల్గొన్నారు.

మీలా సత్యనారాయణ వర్ధంతి

బొడ్రాయిబజార్, జూన్ 25 : సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్, పారిశ్రామిక వేత్త, సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత మీలా సత్యనారాయణ 5వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారులు మహదేవ్, వాసుదేవ్ లతో పాటు కుటుంబసభ్యులు, ఉద్యోగులు మీలా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పుస్తెలతాడు చోరీ

నూతనకల్, జూన్ 25 : మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు బంగారం అపహరించారు. వివరాలు.. గ్రామానికి చెందిన కోండ్ర మల్లారెడ్డి దంపతులు ఆరుబయట నిద్రిస్తుండగా దొంగలు గేటు దూకి మల్లారెడ్డి సతీమణి శోభ మెడలో నుంచి మూడు తులాల పుస్తెల తాడును ఎత్తుకెళ్లారు. భర్త లేచి కేకలు వేయగా చుట్టు పక్కల వాళ్లు వచ్చే లోపు దొంగలు పారిపోయారని బాధితులు తెలిపారు.

లారీల నుంచి డీజిల్..

నూతనకల్, జూన్ 25 : మండలకేంద్రంలోని భారత్ పెట్రోలియం, చిన్ననెమిలకొండ క్రాస్ రోడ్డు వద్ద గల బంకుల్లో ఆపి ఉన్న లారీల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు డీజిల్ గొంగిలించినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తుంగతుర్తి సీఐ శ్రీనువాస్‌నాయక్, ఎస్ సైదులు తెలిపారు.

గురుకుల నుంచి పారిపోయిన విద్యార్థి

చివ్వెంల, జూన్ 25 : సిబ్బంది నిర్లక్ష్యంతో గురుకుల పాఠశాల నుంచి విద్యార్థి పారిపోయాడు. మండలంలోని గురుకుల బాలుర పాఠశాలలో పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన రణపంగ రిషి 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం హాస్టల్‌కు వచ్చిన రిషీ మంగళవారం ఉదయం ఎవరికీ చెప్పకుండా హాస్టల్ నుంచి వెళ్లిపోయాడు. గమనించిన వార్డెన్ ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించాడు. ఆమె విద్యార్థి ఇంటికి ఫోన్ చేయగా తెలిసిన వ్యక్తి ద్వారా ఇంటికి చేరుకున్నట్లు తండ్రి శ్రీకాంత్ చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా సిబ్బందికి తెలియకుండా విద్యార్థి బయటికి వెళ్లడంపై ఆరోపణలు వినవస్తున్నాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినవి

సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, S/o.నారాయణరెడ్డి, గ్రా॥పగిడిమర్రి, మం॥కనగల్, జి॥నల్లగొండకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.2462/2010 గలది తేది:20.06.2024 రోజున మా గ్రా॥ పగిడిమర్రి నుండి కనగల్‌కు బైక్‌పై వస్తుండగా పోయినది దొరికినవారు తెలుపగలరు. సంప్ర॥9949314159.

NLG-

SSC ఒరిజినల్ మెమో పోయినవి

కుడుక అప్పాసి వైష్ణవి అను నా SSC ఒరిజినల్ మెమో దొండపాడు నుంచి చింతలపాలెం మండల కేంద్రానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పోయినది. అట్టిSSC (రూల్ నెం.2230103702) దొరికినవారు సంప్రదించగలరు సెల్:9989126060.

NLG-

NAME CHANGE

I, INJAMOORI SHIVAJI S/O. VINJAMOORI LAKSHMAIAH (OLD NAME) R/o. H.No.6-6-136/305, SAI POOJA RESIDENCY, RAVINDRA NAGAR COLONY, NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. 508001, I HAVE CHANGED MY NAME AS **VINJAMURI SHIVAJI S/o. VINJAMURI LAXMAIAH (NEW NAME)**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంబంధిత వాణిజ్య ప్రకటనల కొరకు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటించండి...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ దినపత్రిక, హైదరాబాద్

నల్లగొండ : 9182777628 | సూర్యాపేట : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777630 | మిర్యాలగూడ : 9182777059

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

WALK-IN INTERVIEW

Teachers for Mathematics (High School & Primary) – B.Ed Graduates in relevant subjects having minimum of 2 years' experience in a reputed School.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 28th & 29th June 2024 (Friday & Saturday)** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.

Contact No: +91 9490436818 or +91 7997991494.